# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"నమస్తే డిటెక్టివ్ ఆదిదేవ్‌గారూ"

పాత పేపర్లు పరిశీలిస్తున్న డిటెక్టివ్ ఆదిదేవ్ ఆ మాటలకు తల తిప్పి చూసాడు. దాదాపు ముప్పై అయిదు సంవత్సరాల వ్యక్తి ద్వారం దగ్గర నిలబడి ఉన్నాడు.

"లోపలకు రండి" చేతిలోని పేపర్లు పక్కనపెట్టి అన్నాడు ఆదిదేవ్.

ఆ వ్యక్తి లోపలకు వచ్చి ఆదిదేవ్ చూపించిన కుర్చీలో కూర్చున్నాడు.

"చెప్పండి" అతన్ని పరిశీలనగా చూస్తూ అన్నాడు ఆదిదేవ్.

"నా పేరు శ్రీధర్. నేను ఆంధ్రా బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నాను. మేముండేది ఎంవిపి కాలనీలోని సెక్టార్-8లో. సొంత ఇల్లే. మా ఇంట్లో దొంగలు పడి కలర్ టీవీ, ఏసి, పర్సనల్ కంప్యూటర్, డివిడి ప్లేయర్, కొత్త ఎల్‌జి రిఫ్రిజిరేటర్, హోమ్ థియేటర్ వంటి ఖరీదైన వస్తువులు పట్టుకుపోయారు. వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి. ఎక్కడా ఎలాంటి గందరగోళం లేదు. ఎక్కడా దొంగతనం జరిగిన ఛాయలు కూడా లేవు.

## దొంగ దొరికాడు

**-డి.ప్రసాద్**



ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే పోయిన వస్తువులను మేమే అక్కడి నుంచి మరొక చోటికి తరలిస్తే ఎలా వుంటుందో అలా వుంది. తాళం వేసి ఇంట్లోకి వెళ్లాకగానీ దొంగతనం జరిగినట్లు అస్సలు ఊహించలేకపోయాం."

"పోలీసు కంప్లైట్ ఇవ్వలేకపోయారా?"

"ఇచ్చాను సార్. కానీ ఉపయోగం లేకపోయింది" అన్నాడు అతను.

"మీరీ మధ్య తీర్థయాత్రలకు ఏమైనా వెళ్లారా?"

"అవును సార్. కరెక్టుగా గెస్ చేసారు"

"మీరు చెప్పిన లిస్టులోని ఖరీదైన సామగ్రి దోచుకుని పోవడానికి ఎంత లేదన్నా రెండుగంటలకు పైగానే సమయం పడుతుంది. ఊర్లోనే వున్న వారి ఇంట్లోనుంచి అంత సేపు తచ్చాడుతూ దొంగతనం చేయడానికి ఏ దొంగా సాహసించడు. మీరు వెళ్లినట్లు తెలుసుకున్న వారే ఈ పని చేసుంటారు"

"నిజమే సార్"

"మీ ఇంట్లో పనివాళ్లున్నారా?"


"లేరు సార్. మా మిసెస్‌కి పనివాళ్లను పెట్టుకోవడం ఇష్టముండదు. అన్ని పనులు తాను చేస్తేనే సంతృప్తి పొందుతుంది."

"మీ కుటుంబంతోను, మీ కుటుంబ సభ్యులతోను క్లోజ్‌గా మూవయ్యే వారి గురించి చెప్పండి"

"అంటే"

"పాలవాడు, పిల్లల్ని స్కూలుకు తీసుకువెళ్లే ఆటోవాడు, పేపర్‌బోయ్, వీళ్లమీద మీకేదైనా అనుమానం వుందా?"

"మాకు పాలవాడంటూ ఎవరూ లేరు సార్. ఉదయం నేను వాకింగ్‌కి వెళ్లొస్తూ పాలు తీసుకువస్తాను. అలాగే పిల్లలకోసం ఆటోవాడు కూడా లేడు. స్కూలు మా ఇంటికి దగ్గరే కావడంవల్ల మా మిసెస్ పిల్లల్ని స్కూలుకు తీసుకెళ్లి తీసుకొస్తూ వుంటుంది. నేను పేపర్ చదవను."



## నిరూపించుకుంటాను

సోనమ్ కపూర్ గత ఏడాది రెండు చిత్రాల్లో నటించినా అవి పరాజయం చవిచూసాయి. దీంతో ఈ 2010లో తనంటే ఏంటో నిరూపించుకుంటానంటోంది. ఈ ఏడాది తీసుకునే ఏ నిర్ణయమైనా తన సొంత ఆలోచనతోనే వుంటాయని నమ్మకంగా చెబుతోంది. అంటే తండ్రి సలహా, సంప్రదింపులతో సంబంధం లేకుండా ఒక్కర్తే తన కెరీర్‌ని రూపొందించుకుంటానంటోంది. 2010 కచ్చితంగా తన సత్తాని నిరూపించుకునే సంవత్సరంగా నిలుస్తుందని చెబుతోంది.




"మీ ఇంట్లో ఎవరెవరు వుంటారు?"

"నేను మా మిసెస్, పాప, బాబు, మా అమ్మగారు ఉంటాం సార్"

"ఇంటికి తాళం వేసే అవసరం దాదాపు రాదన్నమాట...అవునా?"

"అవును సార్"

"గుడ్! ఎక్కడా ఏ చిన్న ఆధారం లేని కేసన్నమాట. ఇలాంటి కేసులు లేకనే నా బుర్ర పూర్తిగా మొద్దుబారిపోయింది. తప్పకుండా ఈ కేసు నేను టేకప్ చేస్తాను" బలంగా శ్వాస తీస్తూ అన్నాడు ఆదిదేవ్.

"థాంక్యూ సార్. కేసు జటిలంగా ఉంది కనుక తీసుకుంటానని మీరంటున్నారు. ఇలాంటి కేసు కాబట్టే పరిశోధించడం కష్టమని పోలీసులు నామీద విసుక్కుంటున్నారు" బాధగా అన్నాడు శ్రీధర్.

"ఇంతకూ దొంగతనం జరిగి ఎన్నాళ్లయింది?"

"దాదాపు ఇరవై రోజులవుతోంది సార్"

"ఇరవై రోజులా?" ఆశ్చర్యంగా అన్నాడు ఆదిదేవ్.

"అవును సార్. ఇన్ని రోజులైనా పోలీసులు ఈ కేసులో ఇసుమంత కూడా ముందుకెళ్లలేకపోయారు. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడమే తప్ప ఎలాంటి ఫలితం కనిపించడంలేదు. నా బాధ చూసి హెడ్ కానిస్టేబుల్ మురారి మీ పేరు చెప్పి పంపించారు" అన్నాడు శ్రీధర్.

"మురారి బాగున్నాడా? అతన్ని చూసి పది పదిహేను సంవత్సరాలు అవుతోంది. గతంలో డిపార్ట్‌మెంట్ ఛేదించలేని ఎన్నో కేసులను నా సాయంతో సాల్వ్ చేసాడు. ఆ అభిమానంతో మీకు నా పేరు చెప్పి ఉంటాడు"

"అవును సార్. ఎలాంటి కేసునైనా మీరు ఇట్టే ఛేదిస్తారని, మిమ్మల్ని కలిస్తే పనవుతుందని మురారి లోపాయకారిగా చెప్పారు. అందుకే మీ దగ్గరకొచ్చాను" అన్నాడు శ్రీధర్.

"మంచి పని చేసారు. నేను అసలు దొంగను పట్టుకుని మీ సామగ్రిని మీకు ఇప్పిస్తాను"

"మీ ఫీజు ఎంతో చెబితే ముందుగా కొంత అడ్వాన్స్ ఇస్తాను"

ఆ మాటలకు ఆదిదేవ్ నవ్వి "నాకు ఫిక్స్‌డ్‌గా ఇంత ఇవ్వాలని లేదు. మీ స్తోమతబట్టి ఇవ్వవచ్చు. బయట తిరగడానికి, ఇతర ఖర్చులకు ఒక వెయ్యి రూపాయలు ఇవ్వండి. తరువాత మీరిచ్చే ఫీజులో నుంచి మినహాయించుకోవచ్చు"

"అలాగే సార్" అని శ్రీధర్ వెయ్యి రూపాయలు ఆదిదేవ్‌కి ఇచ్చాడు.

"నన్ను ఎప్పుడు కలవమంటారు?" అంటూ ప్రశ్నించాడు.

"నేను మీకు టచ్‌లో వుంటాను. మీ విజిటింగ్‌కార్డ్ ఉంటే ఇవ్వండి" అన్నాడు ఆదిదేవ్.

శ్రీధర్ జేబులోంచి విజిటింగ్ కార్డు తీసి ఆదిదేవ్‌కి ఇచ్చాడు.

"మీ కేసు త్వరలోనే సాల్వ్ అయిపోతుంది. మీరు ధైర్యంగా ఉండండి" అన్నాడు ఆదిదేవ్.

"థాంక్యూ సార్" అంటూ శ్రీధర్ అక్కడినుంచి కదిలాడు.

అతను వెళ్లిన తరువాత ఆదిదేవ్ ఆలోచించడం ప్రారంభించాడు. 'వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి. దొంగతనం జరిగింది. ఎలా జరిగి వుంటుంది? ఇంట్లోనివారే చేసారా? చేస్తే ఎవరు? ఎవరికి ఆ అవసరం వుంటుంది? శ్రీధర్ భార్యా? లేక అతని తల్లా? నూటికి నూరు శాతం కాదనే అనిపిస్తుంది. పిల్లలు చిన్నవాళ్లు కాబట్టి ఆ కోణంలో ఆలోచించడం వేస్ట్. మరెలా దొంగతనం జరిగింది? ఏకధాటిగా ఆలోచించడంవల్ల తలనొప్పిగా అనిపించి "శకుంతలా! కొద్దిగా కాఫీ కలుపుతావా?" అన్నాడు ఆదిదేవ్.

"ఏమిటండోయ్ మళ్లీ కేసేదైనా టేకప్ చేసారా?" భర్త గదిలోకి వస్తూ నవ్వుతూ ప్రశ్నించింది శకుంతల.

"అవునోయ్ ఇంతకీ నీకెలా తెలుసు ఆ సంగతి?"

"భోజనం టైమ్‌లో కాఫీ అడుగుతున్నారుకదా. గతంలో కేసులు ఒప్పుకునేటప్పుడే భోజనం సమయంలో కాఫీలు, టీలీలు అడిగేవారు" గుర్తు చేసింది శకుంతల.

"డిటెక్టివ్ భార్యననిపించుకున్నావు. ఈ కేసులో హెల్ప్ అవసరమైతే చేస్తావా?"

"ఏదో నన్ను పొగడాలని మీరలా అంటున్నారుగానీ నాకన్ని తెలివితేటలు ఎక్కడివండి"

"అదే తప్పు. ఏ మనిషికైనా ఎంతో కొంత ఐక్యూ వుంటుంది. దానిని సానబెట్టక కానీ లేకపోతే అందరూ తెలివైనవారే. మనిషి బ్రెయిన్ నిర్మాణమే అలా జరిగింది. కాబట్టి నీకు తెలివితేటలు లేవని నువ్వు ఎప్పుడూ అనుకోవద్దు" అన్నాడు ఆదిదేవ్.

శకుంతల లోపలకు వెళ్లి ఆఫీ కలుపుకుని వచ్చింది. ఆదిదేవ్ కాఫీ సిప్ చేసి "అద్భుతం. కాఫీ తాగితే నీ చేతి కాఫీయే తాగాలి శకుంతలా" అన్నాడు. ఆ మాటకి ఆమె అందంగా నవ్వేసింది.

"ఈ కాఫీ ఇచ్చిన హుషారుతో ఇప్పుడే రంగంలోకి దిగుతున్నాను" అని శ్రీధర్ ఇచ్చిన విజిటింగ్ కార్డు తీసి సెల్‌కి ఫోన్ చేసాడు.

"హలో... నేను డిటెక్టివ్ ఆదిదేవ్‌ను మాట్లాడుతున్నాను."

"చెప్పండి సార్"

"నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. మీరు నిజమే చెప్పాలి. కేసు తొందరగా సాల్వ్ కావడానికి నేను వేసే ప్రశ్నలు మిమ్మల్ని హర్ట్ చేసినా మీరు ఫీలవకూడదు. అయితే అవునని, కాకపోతే కాదని ఖచ్చితంగా చెప్పాలి"

"అలాగే సార్"

"మీరు తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు మీతో ఎవరెవరున్నారు?"

"మా మిసెస్ రమ, పాప కీర్తి, బాబు ఉజ్వల్, మా అమ్మగారు సీతమ్మగారు"

"మీకు అన్నయ్యలు, తమ్ముళ్లు, చెల్లెళ్లు ఎవరైనా ఉన్నారా?"

"అన్నదమ్ములు లేరండి. ఒక్క అక్క ఉంది."

"ఆవిడ ఎలాంటివారు?"

"అంటే మా ఇంట్లో దొంగతనం ఆమె చేసిందనా మీ భావం?"

"మీకు ఇందాకే చెప్పాను నేను అడిగే వాటికే సమాధానం చెప్పండి. మిమ్మల్ని బాధపెట్టడం నా ఉద్దేశ్యంకాదు. కేసు వేగంగా తేలిపోవాలంటే మీరు ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలి"

"అలాగే"

"మీ అక్కగారు ఎలాంటివారు? ఏమీన్ దుబారాతనం, ఆర్థికంగా చితికిపోవడం ఇత్యాది కారణాలతో మీ ఇంట్లో దొంగతనానికి పాల్పడే అవకాశం ఉందా?"

"లేదు"

"పోనీ మీ బావగారు ఎలాంటివారు?"

"ఆయనా మంచివారే. మా అక్క బావలకు మా ఇంట్లో దొంగతనం చేయాల్సిన అవసరం ఉండదు"

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలరు?"

"వాళ్లు కోటీశ్వరులండీ. మా బావగారు అమెరికాలో డాక్టర్, అక్క అమెరికాలో చిన్నపాటి ఇండియన్ రెస్టారెంట్ నడుపుతోంది. వాళ్లు ఇక్కడికి వచ్చి దాదాపు అయిదారేళ్లు అవుతోంది"

"మీ మిసెస్ గురించి చెప్పండి"

ఆ మాటకి శ్రీధర్ ఫోనులోనే నవ్వి "డిటెక్టివ్‌లతో వ్యవహారం కష్టమే సుమండీ. మాది లవ్ మ్యారేజీ అండి. తనది ఎంతో బిడియపడే మనస్తత్వం. మంచితనానికి తానొక నిర్వచనం అని చెప్పవచ్చు. మీరు తనమీద ఎలాంటి అనుమానం పెట్టుకోనవసరంలేదు"

"చివరగా మీ అమ్మగారి గురించి..."

"తల్లి కొడుకు ఇంట్లో దొంగతనం చేస్తుందని నేను అనుకోను"

"ఆమె అన్నదమ్ములు... అంటే మీకు మేనమామలు ఎవరైనా ఉన్నారా?"

"ఎవరూ లేరండీ"

"పోనీ మీ చుట్టుపక్కల వారిపై అనుమానం ఉందా?"

"లేదండీ. అందరూ బాగా ఉన్నవారే"

"వారితో ఎవరితోనైనా మీ కుటుంబం క్లోజ్‌గా ఉంటుందా?"

'లేదండీ. రెండుమాసాల క్రితం మా ఇంటికి ఎదురుగా ఉండే ఫ్యామిలీతోనే మేము క్లోజ్‌గా ఉండేవాళ్లం. వాళ్లిప్పుడు ఆ ఇంటిని ఖాళీ చేసి మద్దిలపాలెం వెళ్లిపోయారు."



## రబ్బరు బ్యాండ్ల బంతి

27 ఏళ్ళ జోయిల్ వాక్ ఒక బట్టలషాపులో పనిచేస్తూ గత ఆరేళ్ళుగా అతిశ్రద్ధగా సేకరించిన రబ్బరు బ్యాండ్లతో ఒక బంతిని ఇటీవల తయారు చేశాడు. ఇది అతిపెద్ద రబ్బరు బ్యాండ్ల బంతిగా గిన్నెస్ బుక్‌లోకి ఎక్కింది.

-తటవర్తి



"సరే మళ్లీ అవసరం అయితే ఫోన్ చేస్తాను'' అని ఫోన్ డిస్‌కనెక్ట్ చేసాడు ఆదిదేవ్.

"ఏమైనా క్లూ దొరికిందాండీ'' శకుంతల అడిగింది.

"లేదు. కేసు జటిలంగానే ఉంది''

"కొమ్ములు తిరిగిన డిటెక్టివ్ ఆదిదేవ్ అనాల్సిన మాట కాదది''

"అవునవును'' చిరునవ్వుతో అన్నాడు ఆదిదేవ్.

***

ఉదయం పదిన్నర. ఎంవిపి కాలనీ సెక్టార్-8లో చక్కర్లు కొడుతోంది ఆదిదేవ్ ఎన్‌ఫీల్డ్. ఇళ్లన్నీ నీట్‌గా, పోష్‌లుక్‌తో మెరిసిపోతున్నాయి. బండి మీద వెళుతూనే శ్రీధర్ ఇంటిని కూడా గమనించాడు ఆదిదేవ్.

చిన్నగా క్యూట్‌గా ఉందది. ఆ పరిసరాలు ఆడంబరానికి చిహ్నాంలా ఉన్నాయి. ఎక్కడా అనుమానించదగ్గ అంశాలుగానీ వ్యక్తులుగానీ కనిపంచ లేదు. బైక్‌ను తిప్పి ఇంటికి చేరుకున్నాడు ఆదిదేవ్.

ఎప్పుడూలేనిది ఇంటికి తాళం వేసి ఉంది. 'శకుంతల ఎక్కడికి వెళ్లిం దబ్బా' అనుకుని చుట్టూ చూసాడతను.

అదే సమయంలో సెల్ రింగయింది. ఎవరో కాయిన్‌బాక్స్ నుంచి చేస్తు న్నారు. గ్రీన్ బటన్ నొక్కి "హలో'' అన్నాడు ఆదిదేవ్.

"నేనండీ శకుంతలను. మా అక్కయ్య వాళ్ల బాబు మెట్లమీద నుంచి పడిపోయాడట. మా బావగారు వచ్చి చెప్పారు. వాడిని తీసుకుని హాస్పిటల్ వెళ్లాం. నేను రావడం కాస్త ఆలస్యమవుతుంది. ఈ పూటకి మీరే వడ్డించుకుని తినేయండి. తాళాలు పక్కింట్లో ఇచ్చాను'' అంది శకుంతల.

"బాబుకి ఎలా వుంది?''

"బాగానే వుంది. చిన్నపాటి దెబ్బలే''

"సరే అన్ని పనులు చూసుకుని మెల్లగా రా. కంగారొద్దు'' అన్నాడు ఆదిదేవ్.

అదే సమయంలో "అంకుల్! ఈ కీస్ మీకు ఇమ్మని ఆంటీ ఇచ్చారు'' అంటూ పక్కింటివాళ్ల పదేళ్ల పాప శ్రుతి వచ్చి తాళాలు ఇచ్చింది.

"థాంక్యూ బుజ్జీ'' అని తాళాలు అందుకుని తలుపులు తీసి లోపలకు వెళ్లాడు ఆదిదేవ్.

డైనింగ్ టేబుల్‌మీదున్న అన్నం, సాంబారు, బెండకాయ వేపుడు వడ్డించుకుని తినడం ప్రారంభించాడు. అదే సమయంలో తాళాలు పక్కింట్లో ఇచ్చి శకుంతల బయటకు వెళ్లడం, పాపా తాళాలు తీసుకొచ్చి తనకివ్వడం అతనికి గుర్తుకొచ్చింది. అయితే అది కేవలం గుర్తుకు రావడమే కాదు, ఆ సంఘటన మరి దేనికో లింకయినట్లు ఆలోచన కరెంట్‌లా సాగి సరైన దారి లేక అక్కడికక్కడే గింగిర్లు తిరుగుతున్న భావన మనసుకు తడుతోంది.

"ఏమిటది? ఏమై వుంటుంది?'' అతని మెదడు చురుగ్గా ఆలోచించసాగింది. జస్ట్ కొన్ని క్షణాలు మాత్రమే.

రెండు వేర్వేరు చోట్లనుంచి బయలుదేరిన రెండు మెరుపు కణాలు ఒక చోట ఒకదానికి ఒకటి ఢీకొన్నట్లు ఆ విషయం శ్రీధర్ ఇంట్లోని దొంగతనానికి కనెక్ట్ అయినట్లు అనిపించి భోజనం మధ్యలో నుంచి లేచి వెంటనే అతనికి ఫోన్ చేసాడు ఆదిదేవ్.

"హలో శ్రీధర్‌గారా?''

"అవునండీ''

"మీరు ఎప్పుడైనా ఇంటికి తాళంవేసి మీ చుట్టుపక్కలున్నవారు ఎవరికైనా ఇచ్చారా?''


"మా ఎదురింట్లో లావణ్యలత వాళ్ల ఫ్యామిలీ ఉండేటప్పుడు మా మిసెస్ తనకే తాళం ఇస్తుండేది. ఆమె మా మిసెస్ కాలేజీ డేస్‌లో క్లాస్ మేట్స్. వాళ్లు ఇక్కడ ఇల్లు ఖాళీ చేసినా ఇప్పటికీ వాళ్లింటి తను, మా ఇంటికి ఆమె రాకపోకలు సాగిస్తుంటారు. వాళ్లు ఇక్కడ ఉండేటప్పుడు ఒకటి రెండుసార్లు నేను ఆఫీసుకు, పిల్లలు స్కూలుకు వెళ్లిపోయాక అర్జెంట్‌గా బయటకి వెళ్లాల్సి వస్తే ఇంటికి తాళం వేసి వాటిని లావణ్యలత వాళ్లింట్లో ఇచ్చేది మా మిసెస్. అది కూడా ఈ మధ్యకాదు.. రెండు మూడు నెలల క్రితం నాటిమాట. అలా అడుగుతున్నారేమిటి సార్'' సంశయంగా ప్రశ్నించాడు శ్రీధర్.

"ఇప్పుడే ఏమీ చెప్పలేను. మీరొకసారి మీ ఇంటి తాళాలు తీసుకుని నా దగ్గరకు రాగలరా?''

"వస్తాను''


"థాంక్యూ. మీకోసం ఎదురు చూస్తుంటాను'' అంటూ ఫోన్ డిస్‌కనెక్ట్ చేసాడు ఆదిదేవ్.

పదినిముషాల్లో శ్రీధర్ వచ్చాడు.



## పెళ్లి బాజాలు

కరీనా-సైఫ్‌ల పెళ్లి అతి త్వరలోనే జరుగుతుందని బాలీవుడ్ తాజా సమాచారం. ఈ ఇద్దరి పెళ్లిని వీలైనంత త్వరగా చేయాలనే తలంపుతో సైఫ్ తల్లి షర్మిలాటాగూర్ కూడా వుందిట. వాళ్లిద్దరూ ఒకరినొకరు ఎంత గానో ఇష్టపడ్డారు, వాళ్లు పెళ్లి చేసుకోవడానికి మా తరపున ముందునుంచీ ఎలాంటి అభ్యంతరాలు లేవు. కాకపోతే షూటింగ్‌ల బిజీ వల్ల పెళ్లి కాస్త వాయిదా పడుతూ వస్తోంది. ఒకటి రెండు నెలలో ఏమాత్రం ఖాళీగా అనిపించినా కూడా ఆ టైములో పెళ్లి ఖాయం అంటోంది షర్మిలా. చూద్దాం!



అతను ఇచ్చిన కీస్‌ని తీసుకుని పరిశీలించాడు ఆదిదేవ్.

"పదండి" అన్నాడు బయటకి నడుస్తూ.

ఇద్దరూ అక్కడికి దగ్గరలో వుండే డూప్లికేట్ తాళాలు తయారుచేసే షాపుకు చేరుకున్నారు.

"ఈ కీస్‌కి డూప్లికేట్స్ తయారు చేయాలి" వాటిని షాపులో వ్యక్తికి అందిస్తూ చెప్పాడు ఆదిదేవ్.

ఇదంతా ఏమిటో అర్థంకాక శ్రీధర్ అయోమయంగా చూస్తున్నాడు.

షాపులోని వ్యక్తి కీస్‌ని తీసుకుని కంప్యూటర్‌లో స్కాన్ చేయడానికి సిద్ధమయ్యాడు.

"అసలు కీ తాలూకు మెజర్‌మెంట్స్ కోసం ముందుగా దానిని స్కాన్ చేసి దానినిబట్టి డూప్లికేట్ తయారు చేస్తారు. ఈ పద్ధతివల్ల అసలుకు, నకిలీకి ఏమాత్రం తేడా ఉండదు."

షాపులోని వ్యక్తి స్కాన్‌ను ఆన్ చేస్తుండగా అప్పుడే అక్కడికి వచ్చిన మరో వ్యక్తి ఆ కీస్‌వైపు పరిశీలనగా చూసి "ఈ కీస్‌ని ఆల్‌రెడీ డూప్లికేట్ చేసాం. స్కానింగ్ అవసరంలేదు. దాని నెంబర్ చూసి సి డ్రైవ్‌లో వెదికి తీయి" అన్నాడు మొదటి వ్యక్తితో.

వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు "ఎప్పుడు" చటుక్కున ప్రశ్నించాడు ఆదిదేవ్.

ఆ వ్యక్తి ఇటు తిరిగి "రెండునెలలయి వుంటుంది" అన్నాడు.

"మా మిసెస్ చేయించి వుంటుంది"

తమ కీస్‌కి ఎవరు డూప్లికేట్ చేయించారో తెలుసుకోవడానికి డిటెక్టివ్ ఆడుతున్న డ్రామా అదని అప్పుడు అర్థమయింది శ్రీధర్‌కు.

"లేడీస్ కాదండీ. ఎవరో ఒకతను వచ్చి చేయించారు. చాలా హడావుడిగా వచ్చి అర్జంట్‌గా ఈ కీస్‌ని డూప్లికేట్ చేయాలన్నారు. అర్జంట్ అయితే అవదని, టైమ్ పడుతుందని మేమంటే మాతో గొడవ కూడా పడ్డాడు. అందుకే బాగా గుర్తుండిపోయింది" అన్నాడా వ్యక్తి.

"అతను ఎలా ఉన్నాడు?" అంటూ ప్రశ్నించాడు ఆదిదేవ్.

"తెల్లగా, పొడవుగా ఉన్నాడు. ఉంగరాల జుత్తు, రెడ్ కలర్ హీరోహోండాపై వచ్చాడు."

"అతను లావణ్యలత భర్త విద్యాధర్" అప్రయత్నంగా అన్నాడు శ్రీధర్.

"దొంగ దొరికాడు" అన్నాడు ఆదిదేవ్ కీస్ తిరిగి తీసుకుంటూ.

శ్రీధర్ నమ్మలేనట్లు చూసాడు ఆదిదేవ్‌వైపు.

అతను చిన్నగా నవ్వుతూ బయటకు నడిచాడు.

"సార్! కీస్‌ను డూప్లికేట్ చేయవద్దా?" షాపులోని వ్యక్తి అడిగాడు.

"ఆ అవసరం ఇకలేదు" అంటూ బండి స్టార్ట్ చేసాడు ఆదిదేవ్.

అతన్ని అనుసరించాడు శ్రీధర్.

***


ఆ తరువాత సంఘటనలు వేగంగా జరిగిపోయాయి. ఆదిదేవ్ చెప్పినట్లు తన ఇంట్లో దొంగతనానికి కారణం విద్యాధర్ అని శ్రీధర్ పోలీస్ కంప్లైంట్ ఇచ్చాడు. దాంతోవారు విద్యాధర్ మీద నిఘా పెడితే అతను కలర్ టీవీ, ఏసి, పర్సనల్ కంప్యూటర్, డివిడి ప్లేయర్, కొత్త ఎల్‌జి రిఫ్రిజిరేటర్, హోమ్ థియేటర్ వంటి ఖరీదైన వస్తువులను అమ్ముతూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసు మార్కు ట్రీట్‌మెంట్ తరువాత అతను తన తప్పు ఒప్పుకున్నాడు.

షేర్స్‌లో అనుకోకుండా నష్టపోయాననీ, ఆ సమస్య నుంచి బయటపడడానికి రెండులక్షల రూపాయలు అర్జంట్‌గా కావాల్సి వచ్చి మరో దారి లేక శ్రీధర్ వాళ్లింట్లో దొంగతనం చేసానని తెలిపాడు. దీనికోసం శ్రీధర్ మిసెస్ ఒకసారి ఎక్కడికో వెళుతూ కీస్ ఇస్తే వాటికి డూప్లికేట్ తయారుచేసి రెడీగా ఉంచుకున్నానని, కొన్ని రోజుల తరువాత వారు తీర్థయాత్రలకు వెళుతున్నట్లు శ్రీధర్ చెప్పగానే వాళ్లటు వెళ్లగానే తాను వాళ్లింటిని దోచుకున్నానని తెలిపాడు.కట

"అదీ సంగతి. ఇరుగుపొరుగు వారిని నమ్మదగ్గ రోజులు కావివి. మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఎవరు ఎప్పుడెలా ప్రవర్తిస్తారో, ఎవరు ఎప్పుడేం చేస్తారో చెప్పలేం. అందుకే పక్కింటి వారికి, ఎదురింటివారికి తాళాలు ఇచ్చేటప్పుడు తస్మాత్ జాగ్రత్త" అన్నాడు ఆదిదేవ్.

పోలీసుల సహకారంతో శ్రీధర్ తన సామగ్రిని స్వాధీనం చేసుకుని ఆదిదేవ్‌కి ఫీజు చెల్లించాడు.

★



## రబ్బరు బ్యాండ్ల బంతి

27 ఏళ్ళ జోయిల్ వాక్ ఒక బట్టలషాపులో పనిచేస్తూ గత ఆరేళ్ళుగా అతిశ్రద్ధగా సేకరించిన రబ్బరు బ్యాండ్లతో ఒక బంతిని ఇటీవల తయారు చేశాడు. ఇది అతిపెద్ద రబ్బరు బ్యాండ్ల బంతిగా గిన్నెస్ బుక్‌లోకి ఎక్కింది.

-తటవర్తి

